మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 224 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## రష్యా, ఉక్రెయిన్ వివాదం ముగింపుకు సహకారం అందిస్తాం

- సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి
- ఇరుదేశాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలన్నదే మా ఆకాంక్ష
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో ఇరు దేశాధినేతల ద్వైపాక్షిక చర్చలు

వార్తా 2లో..



## ఎన్ఐసీకి ధరణి



- కేంద్ర ప్రభుత్వ సంస్థకు అప్పగిస్తూ ఉత్తర్వులు
- మూడేళ్ల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- పనితీరు బాగుంటే మరో రెండేళ్లు పొడిగిస్తామని వెల్లడి
- ఇకపై 'భూమాత'గా మారనున్న పోర్టల్!
- 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

హైదరాబాద్, (ప్రజా మంటలు): ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల మిగతా 3లో..

## హాన్‌నది తరహాలోనే మూసీకి పునరుజ్జీవం

- ఒకప్పుడు మురికికూపంగా ఉన్న ఈ నది ప్రక్షాళనతో నేడు జీవనదిలా మారింది
- సియోల్ నగరానికి ముఖ్యమైన పర్యాటక ప్రదేశంగా, జలవనరుగా మారింది.
- అందర్నీ ఒప్పించి, మెప్పించే పునరుద్ధరిస్తాం.. ప్రతి పేదవాడికీ న్యాయం చేస్తాం
- సియోల్‌లో రెండో రోజు పర్యటనలో మంత్రుల బృందం



సియోల్ (ప్రజా మంటలు): దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రులు, అధికారులు, జర్నలిస్టులు ఆ దేశంలోని ముఖ్యమైన హాన్ నది పునరుజ్జీవ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. సియోల్‌లో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు కీలకంగా ఉన్న హాన్ నది సియోల్ నగరంలోనే 40 కిలోమీటర్ల మేర ప్రవహిస్తోంది. కాలుష్యానికి గురైన హాన్ నదిని దక్షిణ కొరియా ప్రభుత్వం శుభ్రపరచి, పునరుద్ధరించింది. పునరుజ్జీవ కార్యక్రమంలో ప్రైవేట్ అభివృద్ధి పనులను నియంత్రించి, పారిశ్రామిక వ్యర్థాలను తగ్గించి, పర్యాటక ఆకర్షణలుగా నది ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటి చర్యలు సియోల్ నగరపాలక సంస్థ చేపట్టింది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారిన హాన్ నది ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశంగా, జలవనరుగా మారింది. సియోల్ నగరంలో హాన్ నది దక్షిణ కొరియా

## కాళేశ్వరంపై క్రాస్‌ఎగ్జామినేషన్

- నేటి నుంచి 29 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- గతంలో విచారించిన వారికి కూడా కమిషన్ పిలుపు
- ఆనకట్టలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కూడా రావాలని ఆదేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): కాళేశ్వరం వ్యవహారంలో రేపటి నుంచి మళ్లీ క్రాస్ ఎగ్జామినేషన్ జరగనుంది. ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు, ఉన్నతాధికారులను న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. గతంలో విచారణ చేసిన వారిని కూడా మళ్లీ పిలవనున్నారు. ఈనెల 29 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగనుంది. మంగళవారం నీటిపారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. వీలైనంత త్వరగా తుది నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ డీజీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. ఆనకట్టలు నిర్మించిన సంస్థల ప్రతినిధులనూ జస్టిస్ పీసీ ఘోష్ విచారించనున్నారు. నిర్మాణానికి సంబంధించిన అన్ని రికార్డులు, సంస్థల లావాదేవీల వివరాలను కమిషన్ పరిశీలించనుంది. అఫిడవిట్ దాఖలు చేసిన వి. ప్రకాశ్‌ను కూడా విచారించనుంది. ఎన్డీఎస్ఏ, కాగ్ నివేదికల ఆధారంగా విచారణ జరగనుంది.

## లారెన్స్‌ను హతమారిస్తే రూ.కోటి నజరానా

- కర్ణిసేన బహిరంగ ప్రకటన

వార్తా 2లో..



## భాజపా ర్యాలీలో రాళ్ళు రువ్విన దుండగులు..

- మా పార్టీ కార్యకర్తలు కాదు
- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

వార్తా 2లో..



## ఖాజానా ఖాళీ చేసింది బీఆరెస్సే..

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్

వార్తా 2లో..

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్




వార్తా 2లో..

## ఆక్సిజన్ సిలిండర్ పేలి ఆరుగురి మృతి

సికంద్రాబాద్ (ప్రజా మంటలు): అనారోగ్యంతో బాధపడుతున్న ఒక మహిళ కోసం అమర్చిన ఆక్సిజన్ సిలిండర్ పేలిపోవడంతో ఆ మహిళతోపాటు ఆమె భర్త, మూడేళ్ల మనవరాలితోసహా ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మరణించారు. బులంద్‌షహర్‌లోని సికంద్రాబాద్ ప్రాంతంలో సోమవారం రాత్రి ఈ దుర్ఘటన జరిగింది. ఇటీవలే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన 45 ఏళ్ల రుక్సానా అనే మహిళతోపాటు ఆమె భర్త రియాజుద్దీన్, వారి ముగ్గురు పిల్లలు, మూడేళ్ల మనవరాలు ఈ ఘటనలో మరణించారు. ఒకే కుటుంబానికి చెందిన 19 మంది సభ్యులు నివసిస్తున్న రెండు అంతస్తుల భవనం పేలుడు దాటికి కూలిపోయింది. సోమవారం రాత్రి 8.30, 9 గంటల మధ్య సిలిండర్ పేలుడు జరిగినట్లు జిల్లా మెజిస్ట్రేట్ చంద్ర ప్రకాశ్ సింగ్ తెలిపారు. రెండు అంతస్తుల భవనం పూర్తిగా కూలిపోయిందని, ఆరుగురు వ్యక్తులు మరణించగా ఇద్దరు, ముగ్గురు గాయపడ్డారని, మిగిలిన వారంతా క్షేమంగా ఉన్నారని ఆయన చెప్పారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గంగారెడ్డి దారుణహత్య


### జాబితాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మారు గంగరెడ్డి దారుణ పాత కక్షల తోనే ఈ హత్య జరిగిందని అనుమానం



(అంకం భూమయ్య)

జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సొంత సోదరడుగా భావించే జాబితాపూర్ (జాప్తాపూర్) గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డిని, మంగళవారం ఉదయం పక్కా ప్రణాళిక ప్రకారం హత్యకు గురి కావడంతో జగిత్యాల నియోజక వర్గం, పట్టణం ఒకసారి ఉలిక్కిపడేలా చేసింది. ముందుగా నిందితులో వేరే కార్ లో వచ్చి మృతుని కార్ తో గుద్ది ఆపై విచక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి హతమార్చి, వేరే కారులో పరారయ్యారు. మిగతా 2లో..

## ప్రజా నాడి




## ఇక మీ పార్టీలో ఉండలేను మీకో దండం.. మే పార్టీకో దండం

### - జీవన్ రెడ్డి ఆక్రోశం



జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) : సొంత ప్రభుత్వంపైనే జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విప్ అడ్లూరి లక్ష్మణ్‌పై జీవన్ రెడ్డి సీరియస్ అయ్యారు. " నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ లక్ష్మణ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళూ ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలను కాపాడుకొన్నాను. మిగతా 2లో..

## గంగారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి - ఎమ్మెల్యే సంజయ్



హైదరాబాద్ అక్టోబర్ 22 9 (ప్రజా మంటలు) : జాబితాపూర్ మాజీ సర్పంచ్ మారు గంగరెడ్డి హత్య నింధితులను కఠినంగా శిక్షించాలని, హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరినీ వదలొద్దని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎస్పీని కోరారు. హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే ఒక వీడియో సందేశం విడుదల చేస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించండి. ఇంతవరకు ఇక్కడ హత్యా రాజకీయాలు లేవు. అలాంటి వాటిని ఉపేక్షించేది లేదని అన్నారు.

## పాలీట్రిక్స్

ప్రశ్నిస్తే బంధిఖాన
రాజ్యంలో నేటితీరు,
పాలకుల గుప్పిట్లో
ప్రజాస్వామ్య పనితీరు !
విచారణ పేరుతో
నిర్లక్ష్యపు చట్టాలు ,
నిర్దాక్షిణ్యంగా నిర్దోషుల
కటకటాల జీవితాలు !

- న్యాలకంటి నారాయణ
9346200066

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గంగారెడ్డి దారుణహత్య

హత్య జరగడంతో జాబితాపూర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధర్నా చేపట్టారు. మొదటగా కార్ తో ఢీ కొట్టి అనంతరం కత్తులతో దాడి చేసినట్లు తెలుస్తుంది. ఆస్పత్రికి తరలించగా, మార్గమధ్యంలో మృతి చెందాడని తెలిపారు.

రౌడీ ల రాజ్యం గా మారిన జగిత్యాల మారిందని, ప్రాణభయం వెంటాడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలకు 10 సంవత్సరాలుగా ప్రతిపక్షం లో ఉండి, జెండ మోసిన కార్యకర్తల శవాలపై అదే కాంగ్రెస్ జెండ కప్పే పరిస్థితి నేడు జగిత్యాల నియోజకవర్గంలో నెలకొందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.

జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు హత్యకు గురికావడంతో ఆయన ద్రిగ్భ్రాంతికి లోనయ్యారు. జీవన్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులతో కలిసి రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. జీవన్ రెడ్డికి కుడి భుజం లాంటి మారు గంగారెడ్డి, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమకం కొరకు ప్రతిపాదనలు పంపారు. పోలీసుల వైఫల్యం వలన గంగారెడ్డి హత్య జరిగిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాత బస్టాండ్ చౌరస్తా వద్ద గ్రామస్తులతో కలిసి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయ కక్షలతో జరిగిన హత్యగా ఆరోపిస్తున్నారు అధికార పార్టీ కార్యకర్త హత్య జరగడం వెనుక ప్రతిపక్ష పార్టీ రాజ్యం, అధికార పార్టీలో నడుస్తుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడుతున్నారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఇక పార్టీని కార్యకర్తలను ఏ విధంగా కాపాడుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగారెడ్డి మృతి చాలా బాధాకరమని, వారి మృతి పార్టీకి తీరని లోటని, వారి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, హత్య వెనుక ఎవ్వరూ ఉన్న,ఎంత పెద్ద నాయకుడు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే లేదని,హత్య చేసిన నిందితుడిని ఇప్పటికే పోలీసుల అదుపులోకి తీసుకున్నారని, అతని పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికీ జిల్లా ఎస్పీ మరియు పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది.

## ఇక మీ పార్టీలో ఉండలేను మీకో దండం.. మే పార్టీకో దండం

### - జీవన్ రెడ్డి ఆక్రోశం





నా తమ్ముని కన్నా ఎక్కువగా చూసుకొనే వ్యక్తినే కాపాడుకోలేక పోయానని, హత్యా రాజకీయాలకవరకే అధికార పార్టీలో చేరారా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జీవన్ రెడ్డికి సీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఫోన్ చేయగా.. "నేను పార్టీలో ఉండలేను. నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారు" అని ఫోన్ మాట్లాడుతుండగానే ఫోన్ కట్ చేశారు. అంతకు ముందు గంగారెడ్డి హత్యపై కాంగ్రెస్ నేతలు జగిత్యాల-ధర్మపురి రహదారిపై నిరసన చేపట్టారు. రోడ్డుపై సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ బైఠాయించిన నిరసన తెలిపారు. జగిత్యాలలో 2 గంటలుగా జీవన్‌రెడ్డి రోడ్డుపైనే బైఠాయించారు. జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ధర్నా విరమించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వటంతో జీవన్ రెడ్డి వెనక్కి తగ్గారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు గంగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి అంతిమ యాత్ర దహన సంస్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- అదే అసఫ్ జాహీల నిర్మాణశైలితో అద్భుతంగా పునరుద్ధరిస్తాం
- రూ.49 కోట్లతో మరమ్మత్తులు చేపడుతున్నాం
- 3 నెలల్లో చేపట్టిన పనులు పూర్తి చేస్తాం
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మీడియా సమావేశంలో మంత్రి కొమటిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, (ప్రజా మంటలు): అసఫ్ జాహీల నిర్మాణశైలితో ఉన్న అసెంబ్లీ పాత భవనాన్ని.. అదే నిర్మాణ కౌశలంతో అద్భుతంగా పునరుద్ధరిస్తున్నమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో అదే నిర్మాణ కౌశలంతో అద్భుతం గా పునరుద్ధరిస్తున్నమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో శాసన సభలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని ఆయన తెలిపారు. ఇవాళ అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒంశ్రీబనీ ఖీవజీట

- 150 మందికి పైగా ఏఈవోలపై సస్పెన్షన్ వేటు! ఒకే దగ్గర ఉంటే సమయం ఆదా అవుతుందని తెలిపారు. భవనానికి కావల్సిన ఎలక్ట్రిఫికేషన్ వ్యవస్థ మరియు ప్లంబింగ్ పనులపై టెండర్లు పిలవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశంలో పాల్గొన్న ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, ఆగాఖాన్ ట్రస్ట్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న రూ. 2 కోట్ల రూపాయల నిధులను సమావేశం నుంచే డిప్యూటీ సీఎంతో మాట్లాడి.. అప్పటికప్పుడే విడుదల చేయించారు. అంతేకాదు, పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బందికి ప్రత్యేక గదులను నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు.

## భాజపా ర్యాలీలో రాళ్ళు రువ్విన దుండగులు..

### - మా పార్టీ కార్యకర్తలు కాదు - వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
### - ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

హైదరాబాద్, (ప్రజా మంటలు): ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది.కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు.కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

## లారెన్స్‌ను హతమారిస్తే రూ.కోటి నజరానా

### - కర్ణిసేన బహిరంగ ప్రకటన

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111 రివార్డు ఇస్తామంటూ కర్ణిసేన బహిరంగంగా ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షులు రాజ్ షేకావత్ ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం రాజ్ షెకావత్‌కు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు కోటి 11లక్షల 11వేల 11వందల 11 రూపాయిల రివార్డ్ ఇస్తామని తెలిపారు. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యకు సూత్రధారుడు, పాత్రధారుడు లారెన్స్ బిష్ణోయ్ అంటూ రాజ్ షేకావత్ వీడియోలో పేర్కొన్నారు. అదే సమయంలో దేశ ప్రజలకు భయం లేని భారతదేశం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు భయం లేకుండా జీవించాలంటే లారెన్స్ బిష్ణోయ్ వంటి వ్యక్తులు ఉండకూడదని తెలిపారు. ప్రజలను భయపెట్టే వ్యక్తులతో దేశానికి ఎప్పుడూ ప్రమాదమేనన్నారు. బిష్ణోయ్ గ్యాంగ్ అరాచకాలు వెలుగులోకి రావడంతో ప్రస్తుతం కర్ణిసేన లారెన్స్ బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసుకుంది. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు మాట్లాడుతు న్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో కలకలం రేపుతోంది. కర్ణిసేనకు చెందిన సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి గత ఏడాది డిసెంబర్5న జైపూర్‌లో హత్యకు గురయ్యారు. ఆయన హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని.. దీంతో కాల్చి చంపినట్లు గోల్డీ బ్రార్ సోషల్ మీడియాలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే పోలీసులకు కోటి రూపాయిల రివార్డు అందిస్తామంటూ కర్ణి సేనకు చెందిన రాజ్ షెకావత్ మాట్లాడారు. పలు కేసుల్లో దోషిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ ప్రస్తుతం గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. జైలు నుంచి పలు హత్యలకు బిష్ణోయ్ ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఈ ఏడాది అక్టోబర్ 12న ఎన్సీపీ నాయకుడు బాబా సిద్ధిఖీని హత్య చేశారు. హీరో సల్మాన్ ఖాన్‌ను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ చాలాసార్లు బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నో హత్యలకు కారకుడైన లారెన్స్ బిష్ణోయ్ ఎన్‌కౌంటర్ విషయాన్ని కర్ణిసేన తెరపైకి తీసుకువచ్చింది.లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా ధత్తరన్‌వాలిలో పుట్టాడు. ఇతడి తండ్రి హరియాణా పోలీస్ కానిస్టేబుల్. కృష్ణ జింకలను అమితంగా ఆరాధించే బిష్ణోయ్ వర్గానికి చెందిన లారెన్స్ చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో చదివే సమయంలో విద్యార్థి నాయకుడు. ఇదే క్రమంలో గోల్డీ బ్రార్ పరిచయమై నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. కాలేజీ గ్యాంగ్ వార్‌లో తన స్నేహితురాలిని సజీవ దహనం చేయడం.. లారెన్స్‌లో తీవ్ర కసిని పెంచింది. రాజస్థాన్‌లో కృష్ణ జింకలను చంపిన కేసులో నిందితుడైన సల్మాన్‌ఖాన్‌ను హత్య చేసేందుకు ప్రణాళిక వేయడం ద్వారా లారెన్స్ వార్తల్లోకెక్కాడు. ఇతడి గ్యాంగ్ కార్యకలాపాలు పంజాబ్, ఢిల్లీ, హరియాణా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లకు విస్తరించాయి.

## మా ప్రభుత్వం ఎలా నడిచిందో మా నివేదికలే చెబుతాయి..

### - అవన్నీ తప్పుడు ఆరోపణలు:కేటీఆర్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కేసీఆర్ హయాంలో భారీగా అప్పులు చేయడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్నవన్నీ దివాళాకోరు, తప్పుడు ఆరోపణలేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎకానమీ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురితమైన ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, అప్పుల నిర్వహణ, రిసోర్స్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ సూచీలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థికమంత్రి సహా కాంగ్రెస్ నేతలు ఎంత తప్పుడు ప్రచారం చేస్తున్నారో అర్థమవుతోందని తెలిపారు. ఆర్థిక నిర్వహణలో 2014-15 నుంచి 2022-23 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉన్న ఇండెక్స్?ను కేటీఆర్ ఎక్స్?లో షేర్ చేశారు. అప్పుల నిర్వహణ ఇండెక్స్, రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్‌లోనూ తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో అద్భుతమైన ఆర్థిక నిర్వహణతో పాటు అప్పుల విషయంలో ఎంత క్రమశిక్షణగా వ్యవహరించిందో ఆ గణాంకాలే సాక్ష్యమని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే కాంగ్రెస్ నేతలు మాత్రం పొద్దున లేస్తే దివాలా తీసిన రాష్ట్రమంటూ దిక్కుమాలిన ప్రచారం చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడం చేతగాక అప్పులపై తప్పుడు ప్రచారం చేసి తప్పించుకోవాలని చూస్తున్నారని కేటీఆర్? ఆక్షేపించారు. రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టంగా ఉందని, దివాళా తీసిందల్లా కాంగ్రెస్ నాయకత్వం, వారి బుర్రలేనని మండిపడ్డారు. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్బీఐ నివేదికలు, కాగ్ గణాంకాలు, ప్రధానమంత్రి ఆర్థిక మండలి నివేదికలు, ఆర్థిక వేత్తల విశ్లేషణలన్నీ కూడా తెలంగాణ ఆర్థిక సౌష్టవాన్ని, పటిష్ఠతను పదేపదే నిరూపిస్తున్నప్పటికీ తప్పుడు ప్రచారాలు చేయటం శోచనీయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రచురించిన సామాజిక ఆర్థిక నివేదికలో కూడా పదేండ్ల తెలంగాణ ఆర్థిక సత్తాను కండ్లకు కట్టే గణాంకాలను చెప్పక తప్పలేదని కేటీఆర్ పేర్కొన్నారు. సొంత ఆదాయం సమకూర్చుకోవడంలో తెలంగాణ ఎప్పుడూ దేశంలోనే అగ్రస్థానంలోనే ఉందని, అప్పుల విషయంలో ఎప్పుడూ ఎఫ్?ఆర్?బీఎం పరిమితిని దాటకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించినట్లు కేటీఆర్? వివరించారు. రెవెన్యూ వ్యయంలో వడ్డీల చెల్లింపు శాతం అతి తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్లో సింహభాగం మూలధన వ్యయం చేశారని, ఆస్తులు, సంపద సృష్టి జరిగిందని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రం ఒక తిరుగులేని ఆర్థిక శక్తిగా అవతరించిందన్నది ఎవరూ కాదనలేని వాస్తవమన్న కేటీఆర్?, దేశాన్ని పోషించే ఐదారు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలవటం కేసీఆర్ కృషితోనే సాధ్యమైందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అత్యంత సమర్థంగా నిర్వహించినందు వల్లే ఫైనాన్షియల్ మేనేజ్?మెంట్ ఇండెక్స్?లో నంబర్ వన్?గా ఉన్నామని, తప్పుడు ప్రచారాలు చేసినందుకు ఇప్పటికైనా ప్రజలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎంతో కష్టపడి గాడిన పెట్టిన ఆర్థిక వ్యవస్థను చేతకాని విధానాలతో నాశనం చేయవద్దని సూచించారు.

## టెల్‌అవీవ్‌లో టెన్షన్ టెన్షన్

### - నగరంలో హెజ్‌బొల్లా క్షిపణుల వర్షం..
### - విమాన రాకపోకలకు అంతరాయం



టెల్‌అవీవ్ (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ - హెజ్‌బొల్లా మధ్య పోరుతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తాజాగా ఇజ్రాయెల్‌పై ఆ మిలిటెంట్ సంస్థ క్షిపణులతో విరుచుకుపడింది.ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ, టెల్ అవీవ్‌లో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. హెజ్‌బొల్లా మంగళవారం టెల్ అవీవ్‌లోని నిరిట్ ప్రాంతంపై క్షిపణులతో దాడి చేసింది. ఈ క్రమంలో బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాకపోకలు నిలిచిపోయాయి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో యూఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో హెజ్‌బొల్లా దాడులకు దిగడం ఆందోళనకరంగా మారింది.మరోవైపు సోమవారం దక్షిణ బీరుట్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఐదుగురు మృతి చెందగా.. వారిలో ఒక చిన్నారి ఉన్నట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది.

## ఖాజానా ఖాళీ చేసింది బీఆరెస్సే..

### - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్

హైదరాబాద్, (ప్రజా మంటలు): విభజన అనంతరం మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. పదేళ్లపాటు అధికారాన్ని చేపట్టి ఇష్టారీతిన వ్యహరించి, అడ్డూఅదుపులేకుండా అక్రమాలు చేశారని, రాష్ట్రాని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని మండిపడ్డారు. నేడు వారు చేసిన అప్పులు,వాటి తాలూకూ వడ్డీల భారం కాంగ్రెస్ ప్రభుత్వంపై పడుతోందన్నారు.కాగా కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్యపై స్పందించారు. అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని, ఆయన బాధలో ఉండి అలా తన ఆవేదన వ్యక్తం చేశారన్నారు.తాను జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడంతో పాటు పోలీసులతో కూడా మాట్లాడి హత్యకు సంబంధించిన సమాచారం తీసుకున్నట్టు వివరించారు. హత్య చేసిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని, విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులకు సూచించినట్టు ఆయన వివరించారు. సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ వ్యవహారం అప్పగించినట్టు మహేశ్‌గౌడ్ తెలిపారు.

## నేరెళ్ల లో ఆశా కార్యకర్తలకు రిజిస్టర్‌ల పంపిణి..

ధర్మపురి అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. నీలారపు శ్రీనివాస్ నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరుచున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం ను పరిశీలించి, తగు సూచనలు చేసారు.ప్రతి మంగళవారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోజరుగుచున్న ఈ కార్యక్రమం ను విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. వాక్సిన్ నిల్వ ల ను తనిఖీ చేసారు. వాక్సిన్ నిల్వ ల పై ఆరా తీసారు. స్టోర్స్ లో కనీసం 3నెలలకు సరిపడా మందులు నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశా కార్యకర్త లకు దినచర్య ల రిజిస్టర్ లను పంపిణి చేశారు. జ్వర సర్వే ను, పకడ్బందీగా నిర్వహించి, కాలానుగుణంగా వచ్చు వ్యాధుల నియంత్రణ కు సమర్ధవంతంగా కృషి చేయాలని ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య



అధికారి డాక్టర్. వివేక్, డాక్టర్.అనూష, కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు, ఎల్లంకి.శ్రీనివాస్, పి.శాంతిశ్రీ హెచ్.ఇ.ఒ.సతీష్ కుమార్, సూపర్ వైజర్ లు శ్రీనివాస్, సులోచన, హేమలత లు, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిదే గెలుపు

### దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

కరీంనగర్ అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
కరీంనగర్ లోని 30 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఇంటి వద్దకే వెళ్లి పట్టభద్రుల ఓటు నమోదు చేపడుతున్నారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 6 చివరి తేదీ ప్రకటించినందున అర్హులైన పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకోవాలని 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు.
నేడు డివిజన్ లో నేరుగా పట్టభద్రుల ఇంటికే వెళ్లి ఓటు నమోదు చేపడుతూ, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకొని తమ హక్కుల సాధనకై ప్రశ్నించే గొంతుకను ఎన్నుకోవాలని యువతను కోరారు. 2021 నవంబర్ 1కి ముందు నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన ఏదైనా యూనివర్సిటీ ద్వారా డిగ్రీ పూర్తి చేసిన డివిజన్ లోని పట్టభద్రులు



ఓటు నమోదు కోసం 9985556024 నెంబర్ కు ఫోన్ చేసి తనను సంప్రదించవచ్చని, నమోదు ప్రక్రియలో ఉన్న సందేహాలు నివృత్తి కోసం పార్టీ ప్రతినిధిగా అందుబాటులో ఉంటానని డివిజన్ ప్రజలకు, పట్టభద్రులకు హామీ ఇచ్చారు.

## సంగేంలో భజన మండపం, గంగమ్మ తల్లి గుడి పనులకు శంకుస్థాపన

కోరుట్ల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం, సంగేం గ్రామంలో టీటీడీ నుంచి వచ్చిన నిధులతో రామాలయానికి సంబంధించి భజన మండపం మరియు గంగమ్మ తల్లి గుడి నిర్మాణం కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి శాస్త్రోక్తముగ పనులకు శంకుస్థాపన చేశారు. టీటీడీ నుంచి నిధులు వచ్చేలా కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, దేవాదాయ శాఖ అధికారులకు ముఖ్యంగా కోరుట్ల



నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు లకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరీ వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కుల రాజన్న, పోతుగంటి వెంక గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు తీగల మహేష్ రెడ్డి, ముంజ రాజా గౌడ్, రంగు శంకర్, కల్లూరు దేవయ్య, వల్లకొండ నవీన్, గోపిడి గంగాధర రెడ్డి,గోపిడి హనుమంతరెడ్డి, మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంతెన గంగ నర్సయ్య, మండల కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి జనీల్, రాజం, నల్ల అరవింద్, గండి కోట రాజం మరియు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పాదయాత్ర

### మద్దతు పలికిన ప్రజాసంఘాల జేసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
తెలంగాణ కల సాకారం చేసుకునేందుకు జరిగిన పోరాటంలో ఉద్యమకారుల పాత్ర మరవలేనిదని, ఎంతో మంది ప్రాణ త్యాగాలు, అరెస్టులు, లాఠీచార్జీలు, దాడులు, జైలు జీవితాలను సైతం ఎదిరించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రం సాధించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం



రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ నేత, న్యాయవాది దాసర్ల శ్రీశైలం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అదిలాబాద్ నుండి హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ వరకు చేస్తున్న పాదయాత్రకు పేట భాస్కర్ మద్దతు తెలిపారు.ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ ఈనెల15 నుండి 29 వరకు దాసర్ల శ్రీశైలం చేస్తున్న పాదయాత్ర అభినందనీయమని ఉద్యమకారుల పక్షాన గళం విప్పి చేస్తున్న త్యాగం వృధా పోదన్నారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు లభించలేదని తెలంగాణ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తామని ఇచ్చిన హామీల మేరకు వారిని గుర్తించి 250 గజాల ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించినట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమకారులు రుణపడి వుంటారని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యమ నాయకులు కృష్ణ ముదిరాజ్, కేతురి శివన్న, గుండెటి రవి, శాలివాహన బాలచందర్, పద్మ నరేష్, శ్రీనివాసులు, పెందురి మారుతి, మామిళ్ల లక్ష్మణ్, పాలకొండ దత్తు,అత్రం వినోద్, దాసరి విల్లాస్, దుర్గం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బాక్సింగ్ లో మెరిసిన జనగామ సెయింట్ మేరీస్ ఆణిముత్యాలు

జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు) :
తెలంగాణ బాక్సింగ్ అసోసి యేషన్ ఆద్వర్యంలో ఈనెల 19, 20 తేదీలలో రాష్ట్రస్థాయి వివిధ క్యాటగిరీలలో బాక్సింగ్ పోటీలను హైదారాబాద్ షేక్ పేటలోని మున్సిపల్ స్టేడియంలో నిర్వహించారు. 67 - 69 కేజీల బరువు క్యాటగిగిరి సబ్ జూనియర్ విభాగంలో 64 - 67 కేజీల బరువు క్యాటగిరి విభాగంలో జనగామ జిల్లాకు చెందిన హైద్రాబాద్ రోడ్ లో గల సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న వి. వివేక్, పదవ తరగతి చదువుతున్న యం. సాత్విక్ లు ప్రథమ స్థానంలో నిలిచి రజత పతకాన్ని , తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలను సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైమోన్ థామస్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఘనతను రాష్ట్ర స్థాయిలో నిలిపారని ఈ విజయం జనగామ జిల్లాకే తలమానికం అని ఇంకా ముందు ముందు జనగామ పేరును జాతీయ స్థాయిలో నిలపాలని ఆశిస్తూ ఈ విజయం సాధించిన చిన్నారులను దీనికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, గుణవర్ధన్, నరసింహా, హేమలత, రాజశేఖర్, వెంకటేష్ లను.అభినందించారు. కార్య క్రమంలో పి. ఆర్. ఓ. రంగరాజు ప్రసాద్, జైపాల్ రెడ్డి రాజిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణుడికి అండగా ఈటల రాజేందర్

- వైద్యం అందించేందుకు ముందుకు వచ్చిన ఈటెల
- వైద్య ఖర్చులకోసం 20 లక్షలు భరిస్తానని హామీ ఇచ్చిన ఈటల..

జమ్మికుంట అక్టోబర్ 22(ప్రజా మంటలు) :
నిరుపేద కుటుంబానికి చెందిన వేద బ్రాహ్మణుడు తులసి రఘురామ శర్మ నాడీ వ్యవస్థలో తీవ్ర ప్రభావం చూపే జి బి ఎస్ వ్యాధికి గురైనాడు హైదరాబాదులోని యశోద హాస్పటల్లో చికిత్స నిమిత్తమై తరలించగా వైద్యానికి అయ్యే ఖర్చు 20 లక్షల రూపాయలు అవుతాయని వైద్యులు చెప్పడంతో అంత డబ్బు కట్ట లేని ఆ నిరుపేద కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది జమ్మికుంట పట్టణంతో





పాటు పలు గ్రామాలకు చెందిన వ్యాపారులు మానవత్వం చాటుకున్న వారికోసం వారికి తోచినంత సహాయాన్ని ఫోన్ పే ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు కాగా వైద్యం కోసం మరింత డబ్బులు కావడంతో పూజారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన ఈటెల అభిమానులు బిజెపి శ్రేణులు ఈ విషయాన్ని మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి తెలియజేశారు వెంటనే స్పందించిన ఈటల రాజేందర్ పూజారికి వైద్యం అందించాలని ఆ వైద్యానికి అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పి తన ఉదారతను చాటుకున్నారు ప్రాణాపాయ స్థితిలో ఉన్న పూజారి కుటుంబానికి ఈటెల అండగా నిలబడ్డారని ఈ కార్యక్రమంలో తులసి రాజేందర్ శర్మ బిజెపి నాయకులు ఊడుగుల మహేందర్ పొనగంటి రవికుమార్ ఆకుల పోచయ్య రావుల మహిపాల్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి విస్తరణ పనులను పర్యవేక్షించిన కలెక్టర్ సత్య ప్రసాద్. .

మెట్ పల్లి అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
మండలములోని బండ లింగాపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ మార్కింగ్ పనులను ఆర్డీవో శ్రీనివాస్ తో కలసి



కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు.నాలుగు వరుసల రహదారి విస్తరణ పనులను క్షేత్ర పర్యటన ద్వారా పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారిగా ఎవరికివారు ఎప్పటికప్పుడు పనులను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**జనగామ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆదర్శ హై స్కూల్ బస్సు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి జేఏసీ చైర్మన్ పిట్టల సురేష్,టిజివిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్ జనగామ ఆర్టీవో కు వినతిపత్రం**



## జిల్లా స్థాయి అండర్ 19 అథ్లెటిక్స్ ఎంపికలు వాయిదా

హన్మకొండ అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
జిల్లాలో ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 బాల బాలికల అథ్లెటిక్స్ ఎంపికలు నవంబర్ 11వ తేదీ న నిర్వహించనున్నట్లు డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. అనివార్య కారణాల వలన పోటీలను వాయిదా వేస్తున్నట్లు కావున ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, లేటెస్ట్ బోనఫైడ్, ఎస్.ఎస్.సి మెమో జిరాక్స్ ల పై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపల్ సంతకం చేయించుకొని, నవంబర్11వ తేదీన ఉ 8 గం.కు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరుకావాలని సూచించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయపతి కామేశ్వరి

## అక్టోబర్ 23...రేడియో అక్కయ్య వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



న్యాయపతి కామేశ్వరి, రాఘవరావుల గురించి ఈ తరం వారికి ఎక్కువగా తెలియక పోవచ్చు. రేడియో ప్రధాన ప్రసార సాధనంగా, తెలుగు ప్రజల నిత్య జీవితాలతో పెనవేసుకు పోయిన రోజులలో రేడియో 'అక్కయ్య, అన్నయ్య'లుగా ప్రసిద్ధులైన వారిద్దరు, ఆంధ్ర బాలానంద సంఘం పేరుతో 1939-40 నుండి 1955-56 ప్రాంతం వరకు మద్రాసు, ఆ తరువాత హైదరాబాదు నుండి తెలుగులో బాలల సాహిత్యానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ప్రత్యేకంగా వాళ్లిద్దరు కలిసి చేసిన రేడియో కార్యక్రమాలు కొన్ని అజామరాలుగా నిలిచి పోయాయి. వారు రాసి కొంత వరకు బాణీలు కట్టిన కొన్ని పాటలు కంప్యూటర్.ఎం.వి సంస్థ ద్వారా రికార్డులుగా వెలువడ్డాయి.

రేడియో అక్కయ్యగా పేరుపొందిన న్యాయపతి కామేశ్వరి (1908 - 1980) విజయ నగరంలోని 1908లో పండితుల, విద్వాంసుల కుటుంబంలో జన్మించారు.
ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత విశాఖపట్నం లోని క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. తిరిగి విజయనగరం మహారాజా కళాశాలలో డిగ్రీ 1932లో పూర్తిచేశారు. ఆ కాలంలో బి.ఎ. ఉత్తీర్ణులైన మొట్టమొదటి మహిళ ఆమే. తరువాత కొంతకాలం నూజివీడు ఎస్టేటులో కపిలేశ్వరపురం జమిందారిణి జగదీశ్వరమ్మలు ఇంగ్లీషు నేర్పారు. 1934లో న్యాయపతి రాఘవరావును వివాహం చేసుకున్నారు. తరువాత 1937లో మద్రాసులోని వెల్లింగ్టన్ టీచర్ ట్రైనింగ్ కాలేజీ లో ఉపాధ్యాయ శిక్షణ (ఎల్.టి.) పూర్తిచేశారు. ఇద్దరి అభిప్రాయాలు కలియడంతో భర్తకుతోడుగా, చెన్నై రేడియో కార్యక్రమాలలోను, బాల పత్రిక నిర్వహణలోను ఆమె చురుగ్గా పాల్గొన్నారు.

చెన్నై ఆకాశవాణి కేద్రం వారు ఆటవిడుపు పేరుతో పిల్లల కార్యక్రమ నిర్వహణ చేపట్టి, ఆ కార్యక్రమ నిర్వహణ బాధ్యలను న్యాయపతి దంపతులకు అప్పగించారు. ఆ విధంగా ఆమె రేడియో అక్కయ్యగా స్థిర పడి పోయారు. రాఘవరావు ఈమెతో పాటుగా రేడియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూం డటంతో, ఆయనకు రేడియో అన్నయ్యగా పేరొచ్చింది. తరువాత ఈ కార్యక్రమం బాలానందంగా రూపాంతరం చెంది ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ద్వారా పలు సంవత్సరాలు వారిద్దరిచే నిర్వహించడం జరిగింది.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో న్యాయపతి కామేశ్వరి స్త్రీల కార్యక్రమాలకు ప్రయోక్తగా పని చేసేవారు. ఆకాశవాణి హైదరాబాద్ లో పనిచేస్తున్న కామేశ్వరి రేడియోకు అటు పత్రికలకు, రంగస్థలానికి అనేక నాటికలు, కథలు, గేయాలు రాసేవారు. చాలా మంది బాలలను నటులగా, కళాకారులుగా తీర్చిదిద్దారు. అనేక పల్లె ప్రాంతాలలో రేడియో మహిళా మండలలు ఏర్పాటు కావడానికి కృషి చేశారు. పేద మధ్య తరగతి మహిళల అభ్యున్నతికి పాటుపడిన స్త్రీ న్యాయపతి కామేశ్వరి. ఆనాటి కేంద్ర ప్రసారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసలను కూడా ఈమె అందుకున్నారు. బొమ్మల కొలువులు ఉత్సవాలు విహార యాత్రలు నిర్వహించే వారు. సామాజిక స్పృహ కలిగించేవిగా ఉండే ఆమె రచనలలో సహజత్వం ఉట్టిపడేలా ఉండి, సజీవ రూపాలుగా రూపు దిద్దు కున్నవి. కథలు బాలలకు సులభంగా అర్థమై పోతాయి. ఈమె రాసిన కథల్లో " అనగనగా ఆకలి కథ, ఇల్లు ఇరకాటం, ఆ చంద్రం, దోమ కోతి, తాత అవ్వ కథ, అమ్మమ్మ బహుమానం, " కోతి చేష్టలు", నాలుగు ఏనుగుల కథలు ముఖ్యమైనవి. కామేశ్వరి వ్రాసే నాటికలలో ఉన్న పాత్రలు అన్నీ ఆడపిల్లల పాత్రలే ! పిల్లలను చేరదీసి మంచి అలవాట్లు ఏవో, చెడు అలవాట్లు ఏవో కామేశ్వరి విడ మరిచి చెప్పేవారు. ఆంధ్ర బాలానంద సంఘం కార్యక్ర మాల కోసం తన సొంత భవనాన్ని దారాదత్తం చేశారు. కామేశ్వరి ఆశయాల మేరకు మర్రి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో జవహర్ బాల భవన్ ఏర్పాటు చేశారు. మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కామేశ్వరరావు కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ స్థాపన జరిగింది.1975లో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరిగిన సందర్భంగా బాల సాహిత్యానికి చేసిన సేవలకు గాను ఆమెను ఘనంగా సత్కరించడమే గాక 1978లో "బాలబంధు" బిరుదుతో ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ వారు సత్కరిం చారు.1981లో కామేశ్వరి రచనలను అన్నింటినీ కలిపి " భోగి పళ్ళు " అనే సంకలనంగా తెచ్చారు. బాలానంద మహోద్యమానికి భర్త న్యాయపతి రాఘవ రావుకు సర్వవిధాలా సహకరించిన కామేశ్వరి తన 72వ ఏట 1980 అక్టోబర్ 23వ తేదీన ఈ లోకం వదిలి వెళ్లారు.

### జేఎల్ పోస్టులను ఫలితాల విడుదల
### - ప్రకటించిన టీజీపీఎస్సీ

హైదరాబాద్, (ప్రజామంటలు):
తెలంగాణలో జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలను టీజీపీఎస్సీ ప్రకటించింది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1,392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, పలు జేఎల్ పోస్టులకు సంబంధించి మంగళవారం ప్రొవిజినల్ లిస్టు విడుదలైంది. ఎంపికైన వారి వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## కవనసమర్పణం

నీరు ఊరినట్లు ఆలోచనలు జలించాలి
చలము నిండినట్లు తలపులు గుమికూడాలి
ముత్యాలు గుచ్చినట్లు అక్షరాలను పేర్చాలి
పల్లానికి నీరుపారినట్లు పదాలను
ప్రవహింపజేయాలి

పాలు పొంగినట్లు కవితలు పొర్లిపోవాలి
దప్పిక తీర్చుకున్నట్లు కైతలదాహం తీర్చుకోవాలి
హలం దున్నినట్లు కలం సాగాలి
పాత్రలు నిండినట్లు పుటలు నిండిపోవాలి

చెట్లు పూచినట్లు కైతలు మొగ్గలుతొడగాలి
పరిమళాలు వీచినట్లు కయితలు
సౌరభాలువెదచల్లాలి
విరులు విచ్చుకున్నట్లు కవితలు విప్పారాలి
పూలు పొంకాలుచూపినట్లు సాహితీసుమాలు
చక్కదనాలుచూపాలి

ఉల్లాలు ఉత్సాహపడాలి
మదులు మురిసిపోవాలి
కవిత్వం వెలిగిపోవాలి
సాహిత్యం ప్రకాశించాలి

కవులు కుతూహలపడాలి
పాఠకులు పరవశించాలి
అన్నం వండినట్లు కవనపచనం చేయాలి
అతిథులకు వడ్డించినట్లు సాహితీప్రియులకు
సమర్పణచేయాలి

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

# ఇసుకలో దళారీ రాజ్యం



### నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం
### అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు
### రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు

కరీంనగర్,అక్టోబర్22 (ప్రజామంటలు):
కాంగ్రెస్ ప్రబుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మునే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల
యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

## పశువు మనిషి

----------

ప్రతి పశువులోను
తెలియక కొంత మనిషితనం
దాగి వుంటుంది
అలాగే
ప్రతి మనిషిలోను
తెలిసి కొంత పశువుతనం
చేరి వుంటుంది

కోటం చంద్రశేఖర్

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేం దుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు.. అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవు తున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితు లరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటా నికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించుకోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.



# చెకుముకి సైన్స్ సంబురాలు - 2024

## పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు) :
జనగామ జిల్లా జన విజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న "చెకుముకి" సైన్స్ టాలెంట్ టెస్ట్ –2024 గోడ పత్రికను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, జిల్లా విద్యాశాఖాధికారి కె రాము లచే కలెక్టర్ కార్యాలయం జనగామలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు,జనగామ జిల్లా అధ్యక్షులు బానోతు రవీందర్, ప్రధాన కార్యదర్శి అనంతోజు ఉమాదేవి వివరాలు తెలియజేస్తూ "చెకుముకి" సైన్స్ టాలెంట్ టెస్ట్ ని ఈ సంవత్సరం కూడా పాఠశాల స్థాయి, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ టెస్ట్ లో పాల్గొనటం వల్ల విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలలోని 8,9,10 తరగతులు చదివే విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. """చెకుముకి""" సైన్స్ టాలెంట్ టెస్ట్ నాలుగు దశలలో జరుగుతుందని పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21 న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీలలో మూడు రోజులపాటు అదిలాబాద్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు విజయవంతంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించాలని కోరారు. "చెకుముకి" ప్రశ్నపత్రాలు కావలిసిన వారు ఆయా మండలాల "చెకుముకి" కన్వీనర్ లను సంప్రదించాలని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం క్రింది మొబైల్ నెంబర్ లను 9346402030,9989354662, 9441770993 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి మాసాన్పల్లి లక్ష్మణ్ జీ, జిల్లా బాధ్యులు కెయల్ మర్రెడ్డి, పిచెట్టి చంద్రశేఖర్ రావు, బండోజు శ్రీనివాస్ చారి,సానికె సత్తయ్య, గుడెల్లి కృష్ణ, కటకం సుదీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూలు కులాల అభ్యున్నతికి నిరంతర కృషి




జనగామ అక్టోబర్ 22 (ప్రజామంటలు) :
షెడ్యూల్ కులాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులతో, కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.
డిసిపి రాజమహేంద్ర నాయక్ తో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, అంబేద్కర్ భవనం, ఎస్సీ ఎస్టీ వసతి గృహాలు, స్టడీ సర్కిల్ భవనం ల ఏర్పాటు మొదలగు అంశాల మీద సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మా పరిధిలో ఆర్థిక సహాయం అందించే కేసులు పెండింగ్ లో లేవన్నారు.కోర్టు పరిధిలో ఉన్న కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నామన్నారు. వసతి గృహాల విద్యార్థులందరూ ఒకే చోట విద్యను అభ్యసించే విధంగా.... స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో 25 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.అంబేద్కర్ భవనం, స్టడీ సర్కిల్ భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందగానే... తగిన భూమి ని కేటాయిస్తామన్నారు. విద్యార్థులకు నాన్యమైన విద్య ను అందించడానికి కొత్త బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అనుమతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలని పంపిస్తామన్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ, తమ పరిధిలో ఉన్న %ం౩ ౮% అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్,ఏసిపి లు, విజిలెన్స్ మనటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజమౌళి, రాగల్ల ఉపేందర్, జి కృష్ణ సత్యనారాయణ, లింగయ్య
తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులకు శంకుస్థాపన

జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
నేడు జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలకు 4 కోట్లతో అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా మంజూరీ చేసిన పి. ఎం.ఉషా 5 కోట్ల నిధులతో, తొలుత 4 కోట్ల వ్యయం తో 12 తరగతి గదుల నిర్మాణం కోసం జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో శంకుస్థాపన కార్యక్రమం ఉందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే రామకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.

# " ప్రజావాణి " కార్యక్రమం అద్భుతం

## ' ప్రజావాణి ' ని సందర్శించిన ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం

## ' ప్రజావాణి ' కార్యక్రమం గురించి వివరించిన చిన్నారెడ్డి, దివ్య



హైదరాబాద్ అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా ఉందని, ప్రజలు ప్రజా భవన్ లో తమ సమస్యలు విన్నవించేందుకు భారీగా తరలి వస్తుండటం విశేషం అని ఇండియన్ ఆర్మీ, నేవీ, ఏయిర్ ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం అభిప్రాయపడింది.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జీ డాక్టర్ జీ చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవారాజన్ లతో ఈ బృందం అధికారులు సమావేశమయ్యారు. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా చిన్నారెడ్డి, దివ్య ఆ బృందానికి వివరించారు. బృందంలోని కొంత మంది అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు చిన్నారెడ్డి, దివ్య సమాధానాలు ఇచ్చారు.
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అర్జీలు అందజేసిన వెంటనే సమస్యలు ఓపికతో విని సీఎం ప్రజావాణి పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపుతామని, సీఎం ప్రజావాణి పేరిట రశీదు ఇస్తామని, ప్రజల సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరంతరంగా ఫాలో అప్ ఉంటుందని చిన్నారెడ్డి, దివ్య తెలిపారు. మరో వైపు అర్జీలు స్వీకరించి వాటిపై ఎండార్స్ మెంట్ చేసి, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, దివ్య ఆ బృందానికి వివరించారు.
ప్రజావాణి కార్యక్రమం ప్రాంతాన్ని ఈ బృందం సందర్శించింది. ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలించిన ఈ బృందం, ప్రజావాణి కార్యక్రమం అద్భుతం అని కొనియాడింది. ఈ కార్యక్రమంలో ఎం సీ ఆర్ హెచ్ ఆర్ డీ అధికారి మాధవీ రావులపాటి కూడా పాల్గొన్నారు.



# దుబాయిలో తప్పిపోయిన హైదరాబాద్ యువకుడు వెతికి పెట్టాలని 'ప్రవాసీ ప్రజావాణి' లో విజ్ఞప్తి

హైదరాబాద్ అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :



హైదరాబాద్ గౌలిగూడకు చెందిన నూగురు రాహుల్ రాజ్ (32) అనే యువకుడు ఉద్యోగం కోసం విజిట్ వీసాపై దుబాయికి వెళ్లి జాడ తెలియకుండా పోయిన సంఘటన జరిగింది. ఈ నెల 14న దుబాయికి చేరుకున్న తమ కుమారుడు రాహుల్ 19న తన బ్యాగ్ దొంగలు కొట్టేశారని అందులో ఉన్న డబ్బులు కూడా పోయాయని తమకు ఫోన్ లో చెప్పాడని, ఆ తర్వాత అతని మొబైల్ స్విచ్ఛాఫ్ అయిందని తల్లిదండ్రులు కుముదిని, గౌతంలు మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని 'ప్రవాసీ ప్రజావాణి' లో వినతి పత్రం సమర్పించారు. తమ కుమారుడు రాహుల్ ను వెతికి పెట్టి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆచూకీ తెలిసినవారు o91 98487 49667 మొబైల్ నెంబర్ కు వాట్సాప్ చేయాలని కోరారు. టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, తెలంగాణ కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి, వారికి తగిన సూచనలు చేసి దరఖాస్తు చేయించారు.

# రైతులు కష్టం పండించిన వడ్లు దొంగలపాలు అవుతున్నాయి

గొల్లపల్లి అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
గొల్లపల్లి మండల కేంద్రంలోని అగ్గిమల్ల గుంజపడుగు గ్రామాల 50 మంది రైతులు తరలివచ్చారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం దొంగల పాలు అవుతున్నాయి. దీంతో రైతులు చేసేదేమీ లేక పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు పూర్తి వివరాల్లోకి వెళితే గ్రామాల్లో రైతులు పండించిన పంట చేతికి వచ్చింది కోసి వాటిని తీసుకొని ఆరబోయడానికి ఊరికి బయట ఉన్న రోడ్ల పక్కన రైతులు ఆరబోసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం వారు ఇంటి నుండి వచ్చేసరికి రాత్రిపూట ఆసర చేసుకొని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధాన్యాన్ని దొంగతనంగా తరలించే ప్రయత్నం చేస్తున్నారు. అనుకోకుండా రైతులు ఆ సమయంలో రావడంతో రైతులను చూసి వ్యక్తులు వాహనాన్ని వదిలి పరిపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సౌత్ ఇండియా ఏఓఐ కాన్ఫరెన్స్ లో

# గాంధీ డాక్టర్లకు పతకాల పంట

## అభినందించిన గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్




సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజామంటలు) :
ఇటీవల శామీర్ పేట లో మూడు రోజుల పాటు జరిగిన సౌత్ ఇండియా, తెలంగాణ స్థాయి అసోసియేషన్ ఆఫ్ ఓటోలారింగోలాజిస్ట్స్ ఆఫ్ ఇండియా(ఏఓఐ) కాన్ఫరెన్స్ లో గాంధీ మెడికల్ కాలేజీకి చెందిన పలువురు ఈఎన్టీ డాక్టర్లు పలు పతకాలను గెలుచుకున్నారు. ఈఎన్టీ డిపార్ట్ మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ జే.భూపేందర్ రాథోడ్ రెండు కేటగిరిల్లో రెండు గోల్డ్ మెడల్స్ ను గెలుచుకున్నారు. అలాగే ఈఎన్టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రేవతి, డా.సౌజన్య,డా.లోచన,డా.శిల్ప, డా.రమణి మానస లు పతకాలను గెలవగా, వీరందరిని మంగళవారం గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.కే.ఇందిర అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# టి పి యు ఎస్ ఆధ్వర్యంలో డీఏలు పిఆర్సీలు ప్రకటించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

ధర్మపురి అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :




ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, టి పి యు ఎస్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయులందరూ భోజనం విరామనంతరం డీఏలు, పిఆర్సి ప్రకటించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ధర్మపురి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగింది .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మె నాలలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ ఉపాధ్యాయులు వెంకటరమణ ,రాజేష్, అంజాద్ హుస్సేన్, నారాయణ ,కాసెట్టి శ్రీనివాస్ , లక్ష్మి ,అపరంజి కుమారి , శిరీష మొదలైన వారు పాల్గొన్నారు.

# చార్మినార్ బ్యూటిఫికేషన్ పనులకు ఎన్టీపీసీ నిధులు

## కులీకుతుబ్ షా అథారిటీతో ఎంఓయూ

సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజామంటలు) :



చారిత్రాత్మకమైన కట్టడం చార్మినార్ బ్యూటిఫికేషన్ పనుల నిర్వహణకై ఎన్టీపీసీ సంస్థ తమ సీఎస్ఆర్ లో భాగంగా స్వచ్ఛ్ ఐకానిక్ ప్లేసేస్ ప్రాజెక్ట్ కింద జీహెచ్ఎమ్సీ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంగళవారం ఇరు సంస్థల ప్రతినిధులు ఎంఓయూలపై సంతకాలు చేశారు. కవాడిగూడ లోని ఎన్టీపీసీ సౌత్ రీజియన్ హెడ్ క్వార్టర్ ఆఫీస్ జరిగిన కార్యక్రమంలో ఎన్టీపీసీ ఏజీఎమ్ అఖిల్ పట్నాయక్, కులీ కుత్బ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ జి.గురువీర లు పైళ్ళపై సంతకాలు చేసి, పరస్పరం మార్చుకున్నారు. చార్మినార్ బ్యూటిఫికేషన్ పనులకు నిధులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సీఎస్ఆర్) కింద ఎన్టీపీసీ సంస్థ సమకూర్చనుండగా, పనులను జీహెచ్ఎమ్సీ చేపట్టనుంది.

# కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ భూమి పూజ

కోరుట్ల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :




జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ భూమి పూజ చేశారు. టిటిడి బోర్డు నుండి గతంలో ఉన్న ఎమ్మెల్యే మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టిటిడి బోర్డు సభ్యులుగా ఉన్న సమయంలోనే పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామస్తులంతా కలిసి తొందరగా ఆలయం నిర్మించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు . తాజా మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్యతో పాటు మాజీ ఉపసర్పంచ్ రాకేష్, గంగాధర్ గౌడ్, జగన్ రావు, మల్లయ్య, నరస గౌడ్, అంజా గౌడ్, అంజి, సిహెచ్ నరసయ్య, లక్ష్మీనారాయణ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ట్యాంక్ బాండ్ అంబేద్కర్ చుట్టూ వెలసిన గోడ : ఏళ్లుగా లేని కొత్త సంప్రదాయానికి తెరలేపిన ప్రభుత్వం అంబేద్కర్ వేదికగా ఎన్నో , ఉద్యమాలు నిరసనలు గోడ కట్టడంపై భగ్గుమంటున్న దళిత సంఘాలు, బుధవారం నిరసనలకు పిలుపు.

# ఒకరి నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసింది



## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో తండ్రి కోమాలోకి

## 23 ఏళ్ల కూతురు మృతి,దిక్కుతోచని స్థితిలో తల్లి, చెల్లి

(కట్కం గణేష్)

కోరుట్ల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) :
విధి ఆడిన వింత నాటకంలో ఓ మహిళ బతుకు రోడ్డున పడింది. ఆర్టీసీ బస్సు ప్రమాదంలో వారం రోజులుగా కదలలేని స్థితిలో ఉన్న భర్త, ఆయనతో పాటు ప్రమాదంలో గాయపడిన 23 సంవత్సరాల కూతురు ఆరు రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం మృతి చెందడంతో ఆ మహిళ పడుతున్న అరణ్య రోదన అంతులేని ఆవేదన ఎవరికైనా లంతో నీరు తెపిస్తుంది. ఆమె ఆక్రందన చూసిన ఎవరైనా ఇలాంటి కష్టం పగవాడికి కూడా రాకూడదని అనుకొంటారు. పరిస్థితుల మధ్య కన్నీళ్లు దిగమింగుకొని కష్టాలను కడుపులో దాచుకొని హాస్పిటల్లో ఉన్న భర్త గురించి ఆలోచించాలా ? మృతి చెందిన కూతురు అంత్యక్రియలు నిర్వహించాలా..? దిక్కుతోచని స్థితిలో మహిళ అనుభవించిన నరకయాతన పంచభూతాలు సహకరించని పరిస్థితులు కోరుట్ల పట్టణంలో చోటుచేసుకుంది.

నిర్లక్ష్యపు డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ వారికి నచ్చిన చోట నిబంధనలు ఉల్లంఘించి ఆపడం వారికి నచ్చని చోట స్టాప్ ఉన్న ఆపక పోతూ ప్రజలకు చుక్కలు చూపే డ్రైవర్లకు కొదవ లేదు. రోడ్డుపై చిన్న పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటే క్రమంలో వారి పైపైకి బస్సును తీసుకెళ్లడం అనేకమంది డ్రైవర్లలో ఈ అజాగ్రత్తలు కనిపిస్తూనే ఉన్నాయి.

కోరుట్ల పట్టణంలోని రవీంద్ర రోడ్డులో నివాసముంటున్న మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రవీణ్ చిన్నప్పటి నుండి కష్టపడి ఉద్యోగం చిన్నదా పెద్దదా అని చూడకుండా, వీఆర్ఏ నుండి సీనియర్ అసిస్టెంట్ వరకు దిగాడు. పొదుపు చేస్తూ, నా కుటుంబం బాగుండాలి, అందరిలో తలెత్తుకు జీవించాలనే దృఢ సంకల్పంతో భార్య రజిత, పెద్ద కూతురు హిమాశ్రీ పీజీ చదువుతుండగా, కుమారుడు చేతన్ సిద్ధార్థ బీటెక్, చిన్న కూతురు జిత్యా ఇంటర్ చదివుతున్నారు. ప్రవీణ్ వారిని కడుపు కట్టుకొని పొదుపు చేస్తూ ప్రవీణ్ ముగ్గురు పిల్లలను ఎలాంటి కష్టాలు తెలియకుండా హైదరాబాదులో చదివిస్తున్నాడు.



సుమారు 18 సంవత్సరాలుగా ప్రవీణ్ అలియాస్ శ్రీనివాస్ విధులలో చక్కని క్రమశిక్షణ అంకిత భావంతో వీఆర్ఏ నుండి వీఆర్వో, జూనియర్ అసిస్టెంట్ నుండి పదోన్నతులు పొంది సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తూ ఏళ్లుగా వారి పని వారు చేసుకుంటూ వారు వాడకట్టులో ఉన్నారా లేదా అనే విధంగా అందరితో కలిసి మెలిసి నివాసముంటున్నారు.

నీలం ప్రవీణ్ (44), ఆయన కూతురు నీలం హిమశ్రీ (23)ఇరువురు కలిసి అక్టోబర్ 16వ తేదీ మెటుపల్లి వెళుతుండగా, మెటుపల్లి వట్టి వాగు సమీపంలో ధర్మకాంట ఎదురుగా మెటుపల్లి నుండి కోరుట్ల వైపు వస్తున్న ఓ లారీ, ధర్మాకాంట వైపు వెళ్లడానికి రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనక నుండి అదే రోడ్డులో మెటుపల్లి నుండి కోరుట్ల రూటులో వస్తున్న ఆర్టీసీ బస్సు తన రూటులో లారీ రోడ్డు క్రాస్ చేస్తూన్నా, అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఆగకుండా, అతివేగంగా లారీని తప్పించి ఆపోజిట్ సైడ్ లో ఎవరైనా ఉన్నారా లేరా అని చూసుకోకుండా నిర్లక్ష్యంగా ముందుకెళదామని, రాంగ్ రూట్లో వెళ్లే క్రమంలో ఎదురుగా తన రూట్లో తాను వస్తున్న నీలం ప్రవీణ్ వాహనానికి ఢీ కొట్టింది.

బైక్ పై ఉన్న నీలం ప్రవీణ్ అతని కుమార్తె హిమశ్రీ ధర్మకాంట ప్రక్కన లోతైన ప్రదేశంలో, తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న బంధువులు. గమనించిన స్థానికులు హుటాహుటిన నిజామాబాద్ లోని మెడికేర్ అనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ప్రవీణ్ కు తలకు గాయమై రెండు చోట్ల కాలు విరగగా, రెండు చోట్ల కాలికి ఆపరేషన్ నిర్వహించి రాడ్లు వేశారు. వారం రోజులు గడచిన నీలం ప్రవీణ్ లో కేవలం కదలిక మినహా కళ్ళు తెరవలేక మాట్లాడలేక మృత్యువుతో కొట్టుమిట్టాడుతున్నాడు.

### మృత్యువుతో పోరాడి ఓడిన హిమశ్రీ

అక్టోబర్ 16వ తేదీన ఆర్టీసీ బస్సు ద్వారా ప్రమాదానికి గురై రెండు కాళ్లు విరిగిపోయాయి. తలలో బ్లడ్ గడ్డకట్టి వారం రోజులు వెంటిలేటర్ పై వైద్య పరీక్షలు అందించిన ప్రయోజనం లేకుండా అక్టోబర్ 21వ తేదీన, ఎంతో బంగారు భవిష్యత్తు ఉండి హైదరాబాదులో పీజీ చదువుతున్న హిమశ్రీ తుది శ్వాస విడిచింది. ఆమె అంత్య క్రియలు అశ్రునయనాల మధ్య జరిపారు. ఓవైపు భర్త చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ, మరోవైపు ఇంటికి పెద్ద కూతురు మృత్యువాత పడడంతో ప్రవీణ్ భార్య కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. విధి ఆడిన వింత నాటకంలో చేయని తప్పుకు ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో జరిగిన ప్రమాదంలో ప్రవీణ్ మృత్యుతో కొట్టుమిట్టాడుతుండగా మంగళవారం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారని బంధువులు పేర్కొన్నారు. హిమశ్రీ మృతికి కారణమైన వారిపై చట్టారీత్యా తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు మెటుపల్లి పోలీసులు పేర్కొన్నారు.



# బుల్‌డోజర్లుకు అడ్డంగా నిలబడతా

## బిఆర్ఎస్ నేతలవి తప్పుడు ఆరోపణలు

## అంబర్‌పేటలో పర్యటించిన ఎంపి రఘునందన్

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ప్రజలను తప్పుదోవ పట్టించి ఇబ్బందులకు గురి చేయడమే బీఆర్ఎస్ పార్టీ నాయకుల పని అని బిజెపి నేత, మెదక్ ఎంపి రఘునందన్ రావు ఆరోపించారు. అంబర్‌పేట మూసీ పరివాహక ప్రాంతంలో బీజేపీ నేతలతో కలిసి ఎంపీ రఘునందన్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను హైడ్రాకు మద్దతు చేశానని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. హైడ్రా మూసీ పరివాహక ప్రాంతం ఒకటేనా అనే విషయాన్ని ముందుగా బీఆర్ఎస్ నేతలు చెప్పాలని కోరారు. మూసీ పరివాహక ప్రాంత బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది.. బుల్‌డోజర్‌కు తాము అడ్డంగా నిలబడతామని అన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో మూడు గంటలు కాదు ఆరు గంటలు ఉంటామని రఘునందన్ రావు తెలిపారు. గోల్నాక డివిజన్లోని మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు విశ్వాసం కల్పిస్తున్నాం.. ఎన్ని విభాగాల అధికారులు వచ్చి మార్కులు వేసిన మీకు అండగా నిలుస్తాం.. చివరి శ్వాస వరకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు పేద ప్రజలకు అండగా ఉంటారని రఘునందన్ పేర్కొన్నారు. రెండు రోజులపాటు మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను కలుస్తాం.. చివరి శ్వాస వరకు మీకు మేము అండగా ఉంటామని ఎంపీ రఘునందన్ చెప్పారు. రాజకీయాలపై మాట్లాడి బురదలు చల్లుకోవడం కాకుండా.. చాతనైతే పేద ప్రజలకు అండగా ఉందాం అని అన్నారు.

# రోల్స్ రాయల్ రిజిస్ట్రేషన్ చేసిన రామ్‌చరణ్

## స్వయంగా ఆర్టీఏ కార్యాలయానికి చెర్రీ

## చెర్రీతో ఫోటోలు దిగిన స్టాఫ్, ప్రజలు



హైదరాబాద్ (ప్రజా మంటలు):
ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో హీరో రామ్‌చరణ్ సందడి చేశారు. తాను ఇటీవల కొనుగోలు చేసిన రోల్స్ రాయ్స్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీఏ ఆఫీస్‌కు రామ్‌చరణ్ వచ్చారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసు స్టాఫ్, అక్కడికి వచ్చిన వారు ఆయనతో సెల్ఫీలు, ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు. రోల్స్ రాయిస్ కంపెనీకి చెందిన ఈ కారు ధర ఏకంగా ఏడున్నర కోట్లు. ఇక ఆన్ రోడ్ ధర ఇంకా ఎక్కువ. రోల్స్ రాయిస్ స్పెక్టాగ్రా పిలువబడే ఈ కారు ఇండియాలో రెండవ కారు అని తెలుస్తోంది. రామ్ చరణ్ కారుకు ఆయన కోరుకున్న విధంగా టీజీ 09 సీ 2727 అనే నెంబర్‌ను అధికారులు కేటాయించారు. ఆ మధ్య చరణ్, ఉపాసన ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ పెళ్లి వేడుకలకు వెళ్ళడానికి ఎయిర్ పోర్ట్ లో ఈ రోల్స్ రాయిస్ కారులో వెళ్లగా అక్కడ వీడియోలు వైరల్ గా మారాయి. రోల్స్ రాయిస్ కారు చరణ్ స్వయంగా డ్రైవ్ చేసుకుంటూ రాగా ఉపాసన కూడా ఈ కారులో కూతురు క్లీంకారాతో కలిసి వచ్చింది. నిజానికి రోల్స్ రాయిస్ కంపెనీ ఈ కారుని జనవరిలో రిలీజ్ చేయగా అప్పుడే చరణ్ బుక్ చేయించగా అది జూలై నెలలో మధ్యనే డెలివరీ అయింది. ఇది దేశంలో రెండవ కారు కాగా హైదరాబాద్ లో ఈ కార్ ఫస్ట్ కస్టమర్ రామ్ చరణ్ కావడం గమనార్హం.

# పున్నమి ఘాట్‌లో ఆకట్టుకున్న డ్రోన్ షో

విజయవాడ,(ప్రజా మంటలు):
జాతీయ డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా విజయవాడలోని పున్నమి ఘాట్ దగ్గర ఏర్పాటు చేసిన డ్రోన్ షోను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలిసారి 5,500 డ్రోన్లతో భారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. సందర్శకులు భారీగా తరలిరావడంతో కృష్ణాతీరం జనసంద్రంగా మారింది. విజయవాడ నగరవాసులు డ్రోన్ షో వీక్షించేలా ఐదు ప్రాంతాల్లో డిస్‌ప్లేలు ఏర్పాటు చేశారు. డ్రోన్ షోతో పాటు లేజర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. డ్రోన్ హ్యాకథాన్‌లో విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా చెక్కులు అందజేశారు.





# కేంద్రమంత్రి ఖట్టర్‌తో నారాయణ భేటీ

## మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చ

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
ఢిల్లీలో రెండో రోజు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ సమావేశమయ్యారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులు ముందుకు తీసుకువెళ్లే అంశాలపై కీలకంగా చర్చించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన రెండు ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి నారాయణ కోరారు. విజయవాడ మెట్రోను రాజధాని అమరావతికి అనుసంధానించే ప్రతిపాదనలు కూడా ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు ఖట్టర్ దృష్టికి నారాయణ తీసుకెళ్లారు. అమృత్ 2 పథకం గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదని..ఆ పథకాన్ని ఇప్పుడు అమలుకు ఉన్న మార్గాలపై ఇరువురు మధ్య కీలక చర్చ జరిగినట్లు తెలిసింది. మంత్రి నారాయణ ప్రతిపాదనలపై కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు.

విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మారడంతో మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని నియమించారు. విజయవాడలో లైట్ మెట్రోకు మళ్లీ ప్రతిపాదిస్తున్నారు. పీఎన్‌బీఎస్ నుంచి ఒక కారిడార్ ఏలూరు రోడ్డులో, మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘ పైవంతెన ఎన్‌హెచ్ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.

# అనంతను ముంచెత్తిన భారీ వర్షాలు

## కనగానపసల్లి చెరువుకు గండి

## స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మెల్యే సునీత

అనంతపురం, (ప్రజా మంటలు):



ఏపీని వర్షాలు వీడటం లేదు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో గత రాత్రి భారీగా వర్షం కురిసింది. ఈ క్రమంలో కనగానపల్లి మండల కేంద్రంలో వర్షపు నీటి ధాటికి చెరువు కట్ట తెగిపోయింది. దీంతో గ్రామంలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. వెంటనే అప్రమత్తమైన గ్రామస్థులు జేసీబీల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. పలు గ్రామాలలో ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. అలాగే పంటపొలాలు నీటమునిగాయి. వాగులు ప్రవహిస్తుండటంతో పలుచోట్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఇటీవల విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తిన విషయం తెలిసిందే. అలాగే రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్ష బీభత్సం అంతాఇంతా కాదు. ఇప్పుడు తాజాగా అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం వ్యాప్తంగా కుండపోతగా వర్షం కురుస్తోంది. భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వర్ష ప్రాంతాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పర్యటిస్తూ.. సహాయక చర్యలను పర్యవేక్షించారు. గత రాత్రి నుంచి రామగిరి, చెన్నే కొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో ఎడతెరపిలేకుండా వర్షం కురుస్తోంది. వరద నీటితో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అటు కనగానపల్లి చెరువుకు గండి పడటంతో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. పంట నష్టంపై అధికారులతో ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే సునీత ఆరాతీస్తున్నారు. రామగిరి – ఎన్ఎస్ గేట్, ముత్తవకుంట్ల – కనగానపల్లి, తగరకుంట – కనగానపల్లి రహదారులన్నీ బ్లాక్ అయ్యాయి. ఈ క్రమంలో వర్ష బాధిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సునీత పర్యటిస్తున్నారు. పంట నష్టం, పశు నష్టాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ప్రసన్నయపల్లి నుంచి ఉప్పరపల్లి వరకు పండమేరు వాగు పరివాహక ప్రాంతాలు, కాలనీలు జలమయం అయ్యాయి. ఉప్పరపల్లి సమీపంలో వరదలో మునిగిన ప్రాంతాలను అధికారులతో కలసి పరిటాల శ్రీరామ్ పరిశీలించారు. అటు రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పోలేపల్లి – అక్కంపల్లి గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సునీత.. తీవ్ర వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నారు. వర్షాలతో తీవ్ర పంట నష్టం వాటిల్లిందంటూ బాధితులు బోరున విలపించారు.
మరోవైపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కుండపోతగా వర్షం కురుస్తోంది. భారీ వర్షాలకు చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. చిత్రావతి నది పొంగి పొర్లతుండడంతో రాయలవారి పల్లి, కోవేలగుట్ట పల్లి వంతెనలపై భారీగా వర్షపు నీరు పారుతోంది. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారు.

# రష్యా, ఉక్రెయిన్ వివాదం ముగింపుకు సహకారం అందిస్తాం

- సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి
- ఇరుదేశాల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలన్నదే మా ఆకాంక్ష
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో ఇరు దేశాధినేతల ద్వైపాక్షిక చర్చలు



మాస్కో(ప్రజా మంటలు):
రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో శాంతి, స్థిరత్వం తిరిగి నెలకొనడానికి తాము పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. తామంతా చేసే ప్రయత్నాలు మానవత్వానికి ప్రధాన్యమిస్తాయని చెప్పారు. రానున్న కాలంలో ఈ సమస్య పరిష్కారానికి సాధ్యమైన సహకారం అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తాము నమ్ముతున్నట్లు మోదీ పునరుద్ఘాటించారు. రష్యా, ఉక్రెయిన్ సమస్యపై తాము నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. జులైలో జరిగిన భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశం ప్రతి రంగంలో సహకారాన్ని బలోపేతం చేసిందని వెల్లడించారు. మూడు నెలల్లో రష్యాలో తాను చేస్తున్న ఈ రెండో పర్యటన, భారత్-రష్యా మధ్య లోతైన సమన్వయాన్ని, స్నేహాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు రష్యా వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ, ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా బ్రిక్స్ సదస్సుకు విజయవంతంగా నిర్వహించినందుకు రష్యాను అభినందించారు. చాలా దేశాలు ఈ గ్రూప్ లో చేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

దేశాధినేతల చిరునవ్వులు
ఈ సందర్భంగా వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడారు. "జులైలో మనం కలిసిన విషయం నాకు గుర్తుంది. పలు సమస్యలపై మంచి నిర్ణయాలు తీసుకున్నాం. నా ఆహ్వానం మేరకు కజాన్?కు మీరు రావడం గొప్ప విషయం. ఈ రోజు మనం బ్రిక్స్ ఓపెనింగ్ సెరెమొనీలో పాల్గొంటాం. అనంతరం డిన్నర్ ఉంటుంది. అనంతరం బ్రిక్స్‌లోని ఇతర సభ్యులతో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటాం" అని పుతిన్ చెప్పారు. (నవ్వుతూ) ఇక ఇరు దేశాల మధ్య ఉన్న సబంధాలకు అనువాదం అవసరం లేదని తనకు అనిపిస్తుందని పుతిన్ అన్నారు. అనంతరం ప్రధాని మోదీ చిరునవ్వులు చిందించారు. బ్రిక్స్ కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు- "ప్రపంచాభివృద్ధి, భద్రత కోసం బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడం" అనే ప్రధాన నినాదంతో జరుగుతోంది. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇతర దేశాల నేతలు పాల్గొంటారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. అనంతరం దాన్ని మరింత విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకూ సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు. ప్రధాని మోదీ రష్యా పర్యటన చేపట్టడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.

చైనా అధ్యక్షుడితో భేటీపై ఉత్కంఠ
బ్రిక్స్ కూటమి 16వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రష్యాలోని కజాన్? చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీకి ఘన స్వాగతం లభించింది. ఆ తర్వాత తాను బస చేస్తున్న హోటల్‌కు చేరుకున్న ప్రధానికి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. అక్కడే వారితో కొద్ది సేపు సంభాషించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో బ్రిక్స్ కూటమి నేతలతో ప్రధాని మోదీ పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. మరోవైపు ఈ సమావేశంలోనే ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక భేటీ కూడా ఉంటుందని సమాచారం. ఇదిలా ఉండగా వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందాన్ని చైనా మంగళవారం ధ్రువీకరించింది. ఈ విషయంపై ఇరుపక్షాలు చేసుకున్న తీర్మానాన్ని అమలు చేసేందుకు భారత్?తో కలిసి చైనా పని చేస్తుందని ఆ దేశ విదేశాంగ మంత్రి లిన్? జియాన్ పేర్కొన్నారు.

వివిధ అంశాలపై విస్తృత చర్చలు
అంతర్జాతీయ అభివృద్ధి ఎజెండాకు సంబంధించిన అంశాలపై చర్చలకు ముఖ్యమైన వేదికగా నిలుస్తున్న బ్రిక్స్?లో సన్నిహిత సహకారానికి భారత్ విలువ ఇస్తుందని రష్యాకు వెళ్లేముందు ప్రధాని ఎక్స్? వేదిక తెలిపారు. రెండు రోజుల బ్రిక్స్ సదస్సులో వివిధ అంశాలపై విస్తృతమైన చర్చల కోసం ఎదురుచూస్తున్నానని మోదీ పేర్కొన్నారు. గత సంవత్సరం కొత్త సభ్యుల చేరికతో బ్రిక్స్ విస్తరణ కూటమి సమగ్రతను, ప్రపంచ శ్రేయస్సు కోసం ఎజెండాను చేర్చేందుకు తోడ్పడిందని ప్రధాని వెల్లడించారు. ప్రపంచ అభివృద్ధి అజెండా, వాతావరణ మార్పులు, ఆర్థిక సహకారం, సరఫరా గొలుసులను నిర్మించడం,సాంస్కృతిక అనుసంధానతను ప్రోత్సహించడం వంటి అంశాలపై బ్రిక్స్‌లో చర్చలు ఉంటాయన్నారు. ఇక 'ప్రపంచాభివృద్ధి, భద్రత కోసం బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడం' ప్రధాన నినాదంగా ఈ ఏడాది బ్రిక్స్ సదస్సు జరగుతుంది. ఈ సమిట్?లో సభ్య దేశాధినేతలు అందరూ పాల్గొంటున్నారు. అయితే బాత్రూమ్‌లో పడి తలకు గాయం కావడం వల్ల బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా సదస్సుకు వర్చువల్‌గా హాజరవుతున్నారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఇప్పుడు దాన్ని విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకూ సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు. ప్రధాని మోదీ రష్యా పర్యటన చేపట్టడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.



## భారత్- చైనా ఘర్షణలు..

సాధారణ పరిస్థితులు వస్తేనే బలగాల ఉపసంహరణ

- ఏప్రిల్ 2020 ముందునాటి యథాతథ స్థితికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాం - ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది

ఢిల్లీ (ప్రజా మంటలు):
2020 కంటే ముందున్న పరిస్థితి ఏర్పడితేనే బలగాలను వెనక్కి రప్పిస్తామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. "ఏప్రిల్ 2020 ముందునాటి యథాతథ స్థితికి తిరిగి వెళ్లాలని అనుకుంటున్నాం. ఆ తర్వాతే బలగాల ఉపసంహరణ, ఎల్ఏసీ వద్ద సాధారణ నిర్వహణను పరిశీలిస్తాం. 2020 నుంచి మా వైఖరి అదే. చైనాతో సరిహద్దుల్లో విశ్వసనీయతను పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. బఫర్‌జోన్‌లోకి ప్రవేశించబోమని ఒకరికొకరం భరోసా ఇచ్చుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరుదేశాలు కీలక గస్తీ ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. తాజా ఒప్పందం ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం విలేకరుల సమావేశంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. "వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. గత కొన్ని వారాలుగా దౌత్య, సైనిక సంధానకర్తలు జరుపుతున్న చర్చల ఫలితంగా ఈ పురోగతి చోటుచేసుకుంది" అని ఆయన తెలిపారు. రష్యాలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు మంగళవారం ప్రధాని మోదీ బయల్దేరతారనగా ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రకటన వెలువడటం గమనార్హం. సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ భేటీ అయ్యే అవకాశాలున్నాయని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి. 2020 జూన్ 15న తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఘర్షణలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతోష్ బాబు సహా 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. చైనా కూడా భారీగా సైనికులను కోల్పోయింది. కానీ ఆ సంఖ్యను వెల్లడించలేదు. చాలా నెలల తర్వాత ఐదుగురు చనిపోయినట్లు అధికారికంగా అంగీకరించింది. ఘర్షణల నేపథ్యంలో ఇరు దేశాలు ఎల్ఏసీ వెంబడి భారీ స్థాయిలో బలగాలను మోహరించాయి. అప్పటినుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.


**ఒప్పందాన్ని ధ్రువీకరించిన చైనా..**
తూర్పు లద్దాఖ్‌లో ప్రతిష్టంభనకు ముగింపు పలికేందుకు భారత్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని మంగళవారం చైనా ధ్రువీకరించింది. సరిహద్దు సంబంధిత సమస్యలపై మిలిటరీ, దౌత్య మార్గాల ద్వారా రెండు దేశాల మధ్య కొంతకాలంగా సంప్రదింపులు కొనసాగాయని తెలిపింది. ఈ ఒప్పందాన్ని అమలు చేయడానికి భారత్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించింది.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

### 62వ ఏట అడుగిడిన హోంమంత్రి

### మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు

ఢిల్లీ (ప్రజా మంటలు):
బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ,



షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

### ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు - కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం

రాజంపేట,అక్టోబర్22 (ప్రజా మంటలు):
యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాధస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

# సెబీ బాస్‌కి కేంద్రం క్లీన్‌చిట్..!

### - మాధబి పురీకి ఉపశమనం



ఢిల్లీ (ప్రజా మంటలు):
వరుస వివాదాల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ కు ఉపశమనం లభించింది. సెబీ చీఫ్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ వచ్చిన ఆరోపణల వ్యవహారంలో కేంద్రం ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఈ ఆరోపణల వ్యవహారంపై పార్లమెంటరీ ప్రజా పద్దుల కమిటీ ఇటీవల చేపట్టిన దర్యాప్తు ముగిసింది. అయితే, మాధబి గానీ, ఆమె కుటుంబ సభ్యులు గానీ తప్పు చేసినట్లుగా దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని సదరు వర్గాలు చెప్పినట్లు సమాచారం. అందువల్ల వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, మాధబి రాజీనామా చేయాల్సిన అవసరం లేదని కేంద్రం పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని గతంలో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. సెబీ ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని, ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి వేతనం అందుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేగాక, తన కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రైవేటు లిమిటెడ్‌తో సెబీకి సంబంధాలున్నాయని ఆరోపణలు చేసింది. వీటిపై ఇటీవల ఆమె మౌనం వీడారు. 'అవన్నీ తప్పుడు ఆరోపణలు. దురుద్దేశపూర్వకంగా తమ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి చేసినవ'ని భర్త ధావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. తనకు 99% వాటా ఉన్న అగోరా అడ్వైజరీ, అగోరా పార్టనర్స్‌లకు సంబంధించిన ఫైల్స్ విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. 2017లో సెబీలో పూర్తికాల సభ్యురాలిగా చేరినప్పుడే, ఈ కంపెనీల సమాచారం బహిర్గతం చేసినట్లు తెలిపారు.

DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com